# చివరి గడియ ఏర్పాట్లు

## చదువుటకు నియమించినవి #35

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).
H. శుక్రవారం : యేసు మరణ దినం (కొనసాగింది).
1. చివరి రాత్రి భోజనం (కొనసాగింది).
తీ. అపొస్తలులు ప్రోత్సహింపబడి, హెచ్చరింపబడ్డారు (యోహాను 14:1–16:33).
వీ. తండ్రికి విన్నవించుకొనడం (యోహాను 17:1–26).

### పరిచయం

ఆస్ట్రేలియాలో 10 సంవత్సరాలు పనిచేసి నవంబరు 1977లో యింటికి నేను నా కుటుంబం తిరుగుముఖం పెట్టాం.[1] చేయవలసింది చాలా ఉంది. ఎన్నో పనులున్నాయి. అది వీడ్కోలు చెప్పే సమయం: ఇంటివద్ద బంధువులను స్నేహితులను కలిసికోబోయే సమయం ఆసన్నమౌతోంది. కాని, మాకెంతో సన్నిహితులైన కొత్త స్నేహితులను వీడి వెళ్ళవలసి వస్తోంది. అది అక్కరతో కూడిన సమయమైయుంది: స్థానిక సంఘంలో ఎక్కువమంది క్రొత్తవారు, వారి ఆత్మసంబంధమైన క్షేమాన్ని గూర్చి సందేహాలున్నాయి. ఉపదేశము, ప్లానింగ్, ప్రార్థనలతోనే దినాలు నిండియున్నాయి.

ఆ విషయానికేది సాటిలేక పోయినా, మేమున్న స్థితి ఇంచుమించుగా మరణం సమీపిస్తున్న యేసు ఎదుర్కొన్నలాంటిదే అని చెప్పవచ్చు. మనం చదువబోతున్న లేఖన భాగంలో, తాను వెళ్లవలసిన గడియ వచ్చియున్నదని ఆయన తన శిష్యులకు నొక్కి చెప్పారు (యోహాను 14:2, 3, 12, 19, 28, 30; 16:7, 16, 28; 17:1, 13; 13:33 చూడు.). ఒక విధంగా చెప్పాలంటే – యోహాను 14–17 ప్రభువు యొక్క "చివరి గడియ సిద్ధపాటును" గూర్చి తెలుపుతుంది. లేఖన భాగం "వీడ్కోలు చర్చతో" ఆరంభమౌతుంది (14–16 అధ్యాయాలు). ప్రభువు విజ్ఞాపనా ప్రార్థనతో అది ముగిస్తుంది (17 అధ్యాయం).

తగినంతగా యోహాను 14–17లను వివరించలేనని నేను ఒప్పుకొంటున్నా. యోహానులో యిది గొప్ప లేఖనములతో కూడిన మహాగొప్ప భాగమైయుంది. "క్రైస్తవ విశ్వాసానికి యిది గొప్ప నిధులలో ఒకటి" అని H. I. Hester అన్నాడు.[2] "ఈ ప్రశస్తమైన వాక్కులలో … సువార్తలలో మరి ఎక్కడను కన్పించని ప్రభువైన యేసు జీవితంలోని ఉద్వేగాన్ని ప్రియుడైన శిష్యుడు మనకు కనుపరచాడని" John F. Carter అన్నాడు.[3] "ఆయన ప్రారంభించిన పనిని ఈ మనుష్యులు తుదముట్టించేలా ఆయన భారాన్ని యేసు పలికిన ప్రతిమాటయు వెలిబుచ్చుతుంది" అని F. LaGard Smith రాశాడు.[4]

ఒక్క పాఠంలో నేను చేయగలిగిందంతా ఈ గొప్ప అధ్యాయాలను మీకు పరిచయం చేయడమే. వాటిని ప్రతిఫలింపజేస్తూ నీ జీవితకాలమంతా గడవచ్చు, ఆ సత్యాల ద్వారా నీవు ఆశీర్వదింపబడవచ్చు.[5] వచనం తరువాత వచనం చదవడానికి బదులు – నేను కొన్ని సత్యాలను ఎత్తిచూపుతాను. ప్రయాణపు సిద్ధపాటుకు అవసరమైన ఏర్పాట్లు జరిగించడం అనేది నా పంథా అయ్యుంటుంది. మా కుటుంబం ఆస్ట్రేలియాని వదలడం, క్రీస్తు ప్రభువు ఈ లోకాన్ని విడిచి వెళ్లడానికి మధ్యగల సమాంతరాలను నేను తెలుపుతూ ఉంటాను.

యోహాను 14–17లను మనం పరిశీలించేటప్పుడు, ప్రభువు ముఖ్యంగా అపొస్తలులను సంబోధిస్తున్నట్టు మనం గమనించాలి. ఈ వచనాల్లో అనేకాలు సాధారణమైన వర్తింపుకు వినియోగించవచ్చు, కాని ప్రత్యేకించి ఆ మనుష్యులకు ఇచ్చిన వాగ్దానాలను మనకని చెప్పుకోకుండ జాగ్రత్తపడాలి (ఉదాహరణకు, 14:26).

## దయతో కూడిన ప్రోత్సాహం

వదలివెళ్లడం ఎవరికైనా కష్టమే. వెళ్లిపోడాన్ని గూర్చి ప్రభువు తెలియజేసినప్పుడు, శిష్యులు దుఃఖ పూరితులై ఉన్నారు (యోహాను 16:6). అందువలన, “గొప్ప వీడ్కోలు సందేశం” ప్రోత్సాహముతో కూడిన మాటలతో ఆరంభించబడింది: “మీ హృదయమును కలవరపడనియ్యకుడి” (14:1ఎ). “శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా[6] నేను మీ కనుగ్రహించుటలేదు, మీ హృదయములను కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి” (యోహాను 14:27; 16:33 చూడు). ఆదరించి బలపరచడానికే ఈ చర్చలో అనేక మాటలు పొందుపరచబడ్డాయి. తన ప్రేమను అపొస్తలులకు ప్రభువు అభయంగా యిస్తున్నారు (15:9, 12) మరియు “స్నేహితులని” ఆయన వారిని పిలుస్తున్నారు (15:15). వారు ఆ సమయంలో దుఃఖపడినా, వారి దుఃఖము సంతోషంగా మార్చబడుతుందని ఆయన వాగ్దానం చేశారు (16:20–22; 15:11 చూడు).

ప్రోత్సాహకరమైన ఈ మాటలు ఆయన పలుకుతుండగా, ఆయన కేవలం కొన్ని గంటలు మాత్రమే జీవించబోతున్న సంగతి ఆయనకు తెలుసు (14:30; 16:20, 32; 17:1 చూడు). అయినప్పటికి, ఆయన తన అపొస్తలులయందు అక్కరగలవారైయున్నారు. ప్రభువు యొక్క స్వార్థరాహిత్యము, యితరుల యెడల ఆయనకున్న శ్రద్ధ ఒకనిని ప్రేరేపిస్తూ ఉంటుంది.

## తీవ్రమైన వివరణ

వెళ్లిపోడాన్ని గూర్చిన ప్రకటన జరిగినప్పుడు, “నేను ఎందుకు వెళ్లాలి?” అనే ప్రశ్న తరచుగా వస్తుంది. మేము వెళ్లజూసినప్పుడు, మమ్మును అలా ప్రశ్నించారు. మా పిల్లలకు యూనివర్‌సిటీకి వెళ్లే వయస్సు వచ్చింది, మేము వారిని క్రైస్తవ పాఠశాలకు పంపాలను కుంటున్నాం. నా భార్య తల్లి డెబ్బది ఏండ్లు దాటిన వయస్సులో ఉంది. మిగిలిన ఆమె

జీవితకాలంలో ఆమె వద్ద ఉండాలని ఉంది.[7]

ఆయన వెళ్లిపోవడం ఎందుకు అవసరమో ప్రభువు తన శిష్యులకు వివరించారు. ఆయన భూమికి వచ్చిన పని ముగించిన తరువాత తండ్రి యొద్దకు తిరిగి వెళ్లాలనే ఏర్పాటు ఉండనే ఉంది (14:28; 16:5, 28). ఆ సమయంలో, ఆయన తిరిగి తన గత మహిమలోనికి ప్రవేశిస్తారు (17:5). "మీరు నన్ను ప్రేమించినయెడల నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నానని మీరు సంతోషింతురు" (14:28).

ఏది యెలాగున్నా, తాను వెళ్లిపోవడం అపొస్తలులకు ఎలా ఉపయోగమో క్రీస్తు వివరించారు, "మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను" అని ఆయన వారికి తెలియజేశారు (యోహాను 14:2). పైగా, ఆయన భూమిపైనుండే దానికంటే, దేవుని కుడిపార్శ్వాన ఉండడమే వారికి మేలని ఆయన తెలిపారు. అలాగంటూ తన నామాన ప్రార్థించుదని ఆయన వారికి చెప్పారు. అప్పటివరకు ప్రార్థన యేసు నామమున చేయబడేది కాదు (యోహాను 16:24). అయితే ఆయన తన తండ్రియొద్దకు తిరికి వెళ్లిన తరువాత ఆయన మధ్యవర్తియై నిలిచియుంటారు (1 తిమోతి 2:5); తన్ను వెంబడించే వారికొరకు విజ్ఞాపన చేస్తూ ఉంటారు (రోమా. 8:34; హెబ్రీ. 7:25; 9:24; 1 యోహాను 2:1). భవిష్యత్తులో, తన నామములో వారు ఏమి అడిగినా అది వారికి అనుగ్రహింపబడుతుందని ఆయన వాగ్దానం చేశారు[8] (యోహాను 14:13, 14; 15:16; 16:23, 24).

ఆయన ఎందుకు వెళుతున్నారో ప్రభువు వివరించిన దానిలో, ఆయన వెళ్లితేనే పరిశుద్ధాత్మ వచ్చేది. గనుక ఆయన వారితో యిలా చెప్పారు, "అయితే నేను మీతో సత్యముచెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లని యెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు;[9] నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును" (16:7). కొద్ది వచనాల తరువాత ఈ "ఆదరణకర్త"యే "ఆత్మయని" క్రీస్తు సూచించారు (16:13). మూడేండ్లు ముందుగా, తాను నీళ్లలో బాప్తిస్మమిచ్చు వాడనియు, మెస్సీయా అయితే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని యోహాను తెలిపాడు (మార్కు 1:8). ఆ పరిశుద్ధాత్మ బాప్తిస్మము రెండు నెలలలోపుగా జరుగనై యుంది (అపొ. 1:5, 8; 2:1–4,33). పరిశుద్ధాత్మతో అపొస్తలులు కలిగియుండబోయే నూతన బాంధవ్యాన్ని గూర్చి ప్రభువు తెలిపారు. తక్కిన సూవార్త రచనలన్నిటిలోని సమాచారం కంటె, యోహాను 14–17ల్లో పరిశుద్ధాత్మను గూర్చి ఎక్కువగా చెప్పబడింది.

ఆత్మను పంపడం అనేదే ఒక ప్రత్యేకమైన భాగంగా చూడదగినదైయుంది. అయితే ప్రస్తుతానికి తిరిగి ఈ మాటలను16:7లో చదువు: "నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజన కరము." ఇది 14:12తో సంబంధం కలిగియుంటుంది: "నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయుక్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." నాణ్యతలో[10] అపొస్తలులు ప్రభువుకంటె ఎక్కువ అద్భుతాలు చేయకపోవచ్చు గాని పరిమాణంలో చేసియుండవచ్చు (అపొ. 5:12).[11] వారు ఈ కార్యాలను పరిశుద్ధాత్మ శక్తితోనే చేశారు (అపొ. 1:8; రోమా. 15:19). తాను వెళ్లిపోవడంవలన యిది సాధ్య పడుతుందని ప్రభువు తెలిపారు.

## బలపరచు ఆదరణ

నా కుటుంబం ఆస్ట్రేలియాను విడిచేటప్పుడు, మాకు బదులుగా మరొకరు వస్తారని చెప్తూతూ అక్కడ స్థానిక సంఘాన్ని బలపరచాం. మరోకుటుంబం అక్కడికి త్వరలో చేరుకుంటుంది. ఆలాగే, “అనాథలను” గా వారిని విడిచిపెట్టడం లేదని యేసు తన శిష్యులకు అభయమిచ్చారు (యోహాను 14:18). ఎందుకంటే ఆయన స్థలంలోనికి పరిశుద్ధాత్మ వస్తాడు. “నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను ... మీకనుగ్రహించును” (14:16). ప్రభువు ముందు వారికి సహాయకుడైయున్నారు; యిప్పుడు ఆయన మరియొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపియగు ఆత్మను వారియొద్దకు పంపుతారు. క్రీస్తు వారితో కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే ఉన్నారు, కాని నూతన ఆదరణకర్త వారితో “ఎల్లప్పుడు” ఉంటాడు.[12]

“దేవత్వము” అని KJV పిలిచేదానిలో పరిశుత్థాత్మ ఒకడు (అపో. 17:29; రోమా. 1:20; కొలస్సీ. 2:9).[13] తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ (మత్తయి 28:19) అనే “ముగ్గురు”[14] దేవత్వమందు ఏకమై యున్నారు. యోహాను 14:16లో ముగ్గురును వేరైన వ్యక్తిత్వము గలవారైయున్నారు: “నేను (కుమారుడు) తండ్రిని వేడుకొందును, ఆయన (తండ్రి) వేరొక ఆధరణకర్తను (పరిశుద్ధాత్మను) పంపును”. అనేకులకు, దేవత్వంలోని పరిశుద్ధాత్మ అర్థం కాని వ్యక్తి. తండ్రి ఆత్మ (యోహాను 4:24), ఆయన పరిశుద్ధుడు 1 పేతురు 1:15). గనుక తండ్రిని గూర్చి ఏ భావాలు ఉన్నాయో వాటిని పరిశుద్ధాత్మకు వర్తింపచేయి, నీవు తప్పి పోవు.

దేవత్వంలో ముగ్గురు వ్యక్తులు. దేవత్వంలోను, నిత్యత్వంలోను, శక్తిలోను, సమానులైయున్నా, పనులు, బాధ్యతలు అనే వాటిలో కొంత విభజన ఉన్నట్టు గోచరిస్తుంది. ఉదాహరణకు, లేఖనాలను వివరించే పని పరిశుద్ధాత్మ కలిగి యున్నట్టు కన్పిస్తుంది (2 పేతురు 1:21; మార్కు 12:36; అపో. 1:16; 4:25). ఆది సంఘంలో ఆయన పనిని గూర్చిన సంగతి యోహాను 14–16లో సూచింపబడింది. ఈ అధ్యాయాలలోని కీలక లేఖన భాగాలను చూడవచ్చు.

*యోహాను 14:16, 17ఎ:* ముందుగా చూచినట్టే, “వేరొక ఆదరణకర్తను” పంపుతానని ప్రభువు తన అపొస్తలులకు వాగ్దానం చేశారు. “ఆదరణకర్త” అని తర్జుమా చేయబడింది “paraklete” (parakletos),[15] అనే గ్రీకు పదంనుండి (kaleo) “పిలుపు” అని అర్థమిచ్చే నామ వాచకంతో, “ప్రక్కన” అని అర్థమిచ్చే (para) అనేది కలిసింది. “సహాయము చేయుటకు ప్రక్కన నిలుచుండువాడు” అని సూచిస్తుంది. ఈ గ్రీకు పదాన్ని తర్జుమా చేయడానికి ఏ ఒక్క ఆంగ్లపదము చాలనందున, యిది వివిధ పదాలతో తర్జుమా చేయబడింది “Helper” (NASB, NKJV), “Comforter” (KJV), “Counselor” (NIV, RSV) and “Advocate” (NRSV)[16] [తెలుగు “ఆదరణకర్త” అని తుర్జమా చేసింది]. సహాయకుడు/ఆదరించువాడు/సలహాయిచ్చువాడు/ఉత్తరవాది యని క్రీస్తు “సత్యస్వరూపియగు ఆత్మను” గుర్తించారు. ఆయన యిలా పిలువబడడానికి, ఆయన సర్వసత్యాన్ని బయలుపరచువాడవడం, సత్యాన్నే పలకడం కారణం

(14:26;17:17ను చూడు).

*యోహాను 14:17బి:* (క్రీస్తును స్వీకరించడానికి ఒప్పుకోని లోక విధానం) లోకము, ఆత్మను చూడడానికి, ఎరగడానికి, పొందడానికి అనర్హమైనది. మరోవైపు, తమ విశ్వాసము, నమ్మకత్వాన్ని బట్టి ఆపొస్తలులు అర్హులైయున్నారు. గతంలో, పరిశుద్ధాత్మ వారితోకూడ ఉన్నాడు,[17] కొద్దికాలంలో ఆయన వారిలో ఉండబోతున్నాడు[18] యూదుల పస్కాపండుగకు ఏభై దినాల తరువాత పెంతెకొస్తు పండుగనాడు నెరవేర్చబడింది (అపొ. 2:1–4, 33).

*యోహాను 14:26:* ప్రభువు అపొస్తలులకు అనేక సంగతులు బోధించారు, ఆయన చెప్పినవాటిలో అన్నీ గుర్తు పెట్టుకోలేరన్న సంగతి ప్రభువు ఎరుగు. ఇంకను వారికి అధికమైన సమాచారం అవసరమైయుంటుంది, అది వారితో పంచుకొనడానికి ఆయనకు సమయం లేదు (14:30). పైగా, కొంత వారు అప్పట్లో అంగీకరించడానికి సిద్ధంగా లేరు (16:12). పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, వారు తెలిసికొనవలెనని దేవుడు కోరినదంతయు ఆయన అపొస్తలులకు బయలుపరచుతాడు. ఇలా బయలుపరచడంలో, క్రీస్తు గతంలో వారికి బోధించినదంతయు జ్ఞాపకం చేయడం చేర్చబడింది.

*యోహాను 15:26:* పరిశుద్ధాత్మ పనిలో ప్రధానమైన అంశం క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుట (యోహాను 16:14 చూడు). సూర్యుడు భూమిని ప్రకాశింప జేస్తున్నట్టు, పరిశుద్ధాత్మ యొక్క ప్రాథమిక ఉద్దేశం, తన ప్రత్యక్షత ద్వారా క్రీస్తును ఆయన సువార్తను ఘనపరచడమైయుంది (1 కొరింథీ. 2:2; 15:1–4 చూడు).[19]

*యోహాను 16:7–14:* పరిశుద్ధాత్మవచ్చినప్పుడు లోకానికి ఒకటి, అపొస్తలులకు వేరొకటి చేశాడు: (1) "ఆయన పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకము ఒప్పుకొనజేయును." – ఆత్మ రూపంలో లోకము యొక్క రాజ మార్గాలలోను, వీధులలోను తేలాడుతూ ఈ కార్యాన్ని జరిగించడు.[20] అంటే, తాను ప్రేమించిన వాక్యం ద్వారా పాపులను ఒప్పిస్తూ ఉంటాడు (యోహాను 17:20). (2) తండ్రి తనకు ఏమి తెలియజేశాడో దానినే తెలుపుతూ, అపొస్తలులను ఆయన "సర్వసత్యంలోనికి" నడిపిస్తాడు.[21] అపొస్తలులకు బయలుపరచబడిన "సర్వసత్యం" దాఖలు చేయబడింది.[22] ఇది నేడు మనకు క్రొత్త నిబంధన రికార్డులో లభ్యమౌతుంది. మనకొరకైన దేవుని ప్రత్యక్షత సంపూర్ణమయ్యింది; దీనికితోడు యింకా ఏమి ఎక్కువగా అవసరముండదు (యూదా 3; 2 పేతురు 1:3; గలతీ. 1:6–9 చూడు).

## తృప్తికరమైన అభయం

మేము ఆస్ట్రేలియాని వదలినప్పుడు, మాకు బదులుగా వచ్చేవారు మార్గంలో ఉన్నారని, తిరిగి వారిని – ఈ జీవితకాలంలో కాకపోయినా, తరువాతనైనా చూస్తామని హామీ యిచ్చాం. కొన్ని సంవత్సరాల తరువాత మరల ఆస్ట్రేలియా వెళ్లినప్పుడు వారిని కలిసికొని ఆనందించాం. తన అపొస్తలులను ప్రభువు విడిచివెళ్లనైయుండగా, తమతో మరలా కలిసికొంటానని ప్రభువు వారికి హామి యిచ్చారు (ఉదాహరణకు, యోహాను 14:3;16:22). యోహాను 14–16లో, మూడు భావాలతో ప్రభువు తిరిగి తన శిష్యుల యొద్దకు వస్తానని సూచించారు:[23]

- పునరుత్థానం తరువాత, ఆరోహణానికి ముందు నలువది దినములవరకు వారితో ఉంటానని ఆయన హామి యిచ్చారు. ఇదే ప్రాథమికంగా నొక్కి చెప్పినదై యుండవచ్చు (యోహాను16:16-22).[24]
- ఆరోహణం తరువాత, ఆత్మ సంబంధంగా ఆయన తన శిష్యులతో ఉంటారు (మత్తయి 18:20; 28:20). పరిశుద్ధాత్మ రాకతో ఈ సత్యాన్ని ముడివేశాడు (యోహాను 14:18, 23). పరిశుద్ధాత్మకున్న బిరుదులలో ఒకటి "క్రీస్తు ఆత్మ" (రోమా. 8:9; ఫిలిప్పీ. 1:19; 1 పేతురు 1:11).
- ఏదో ఒకదినాన, తనవారిని కొనిపోడానికి (రెండవ రాకడలో) మరల వస్తారు. ఈ వాగ్దానమే ప్రధానంగా యేసు మనస్సులో ఉంది (యోహాను 14:3).

## ప్రాముఖ్యమైన బోధ

ఆస్ట్రేలియానుండి వెళ్లడానికి మేము సిద్ధపడగా, "నా సోదర సోదరీమణులను ఏ బోధతో విడిచిపెట్టాలి?" అనే ప్రశ్నను ప్రార్థనపూర్వకంగా నేను ఆలోచించాను. నేను చెప్పింది ఎవరికైనా జ్ఞాపకముందో లేదో గాని, అర్థసహితమైన వర్తమానాలు యివ్వడానికి నేను కృషి చేశాను. తన మరణానికి ముందటి ఆ రాత్రి తన శిష్యులతో పంచుకొనడానికి ప్రభువు వద్ద అనేక సత్యాలున్నాయి. ఆయన చెప్పిన దానిలో ఎక్కువ భాగం రెండు వర్గాలుగా చేయవచ్చు. ఆయన చెప్పినదేమంటే,

(1) *మీరు నాతో సరియైన సంబంధాన్ని నిలుపుకోవాలి.* ద్రాక్షావల్లి తీగెలు అంటూ అలంకార రూపంతో యోహాను 15 ఆరంభమౌతుంది[25] "ద్రాక్షావల్లిని నేను,[26] తీగెలు మీరు; ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" (5 వ.). ద్రాక్షావల్లినుండి పోషకార్థ పదార్థాలు తీగెలలోనికి ఎలా పోతాయో, అలాగే ఆత్మ సంబంధమైన మన జీవము క్రీస్తు నుండి వస్తుంది. "నాకు వేరుగా ఉండి ఏమియు చేయలేరు" అనే ప్రభువు మాటలను జాగ్రత్తగా గుర్తించు. మనం ఆయనతో అతుక్కొని యుండడం అవసరం. తన శిష్యులు ఎంత త్వరగా చెదిరిపోతారో క్రీస్తుకు తెలుసు (16:32; మత్తయి 26:31 చూడు). తన యందును తన ప్రేమయందును వారు నిలిచియుండాలని ఆయన వారికి విన్నవించుకున్నారు (యోహాను 15:4-7, 9, 10). తనతో సరియైన సంబంధం పెట్టుకొనడానికిగాను మన విశ్వాసాన్ని బలపరచాలని ఆయన సూచించారు.

మన విశ్వాసాన్ని బలపరచుకోవాలని ఆయన సూచించారు. విశ్వాసాన్ని నొక్కి పలుకుతూ యోహాను 14 ఆరంభమౌతుంది. "దేవునియందు విశ్వాసముంచుచున్నారు, నాయందును విశ్వాసముంచుడి" (1 వ.).[27] కొంతసేపైన తరువాత, "నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు," అని ప్రభువు ఉద్ఘాటించారు (14:6). అటు తరువాత, "నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు" అని ఆయన చెప్పుకున్నారు (14:9). ఈ గొప్ప సత్యాలను మనం నమ్ముతామా? ప్రభువు సరియైన సంబంధం కలిగియుండాలంటే మాత్రం బలీయమైన విశ్వాసానికి బదులు మరేదీ ఉండదు.[28]

తన శిష్యులు తన మాటలను దాచుకోవాలని కూడా ఆయన తెలిపారు. క్రీస్తునందలి విశ్వాసం ఆయన వాక్యం నుండి వేరుచేయబడదు. విశ్వాసం ఆ వాక్యం నుండే కలుగుతుంది (17:20; రోమా. 10:17 చూడు). ఆయన మాటలనెరిగి వాటికి లోబడవలసిన అవసరతను క్రీస్తు నొక్కి చెప్పారు. "నా మాటలు మీయందును నిలిచియున్నయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకనుగ్రహింపబడును" అని తెలిపారు (15:17). "ఎవడైనను నన్ను ప్రేమించినయెడల, అతడు నా వాక్యమును గైకొనును" అని కూడ వ్యక్తపరిచారు (14:23;14:15, 24; 15:10, 14లను కూడ చూడు). తన్ను వెంబడించువారు ఏమిచేయవలెనో సూచించడానికి ప్రత్యేకమైన ఉదాహరణలను సయితం ఆయన యిచ్చారు. ఉదాహరణకు, ఫలభరితమైన జీవితాలను జీవించాలి (15:8, 16)[29] యితరులతో మన విశ్వాసాన్ని పంచుకోవాలి.[30]

(2) *"ఒకరితో నొకరు సరియైన బాంధవ్యం కలిగియుండవలసియుంది."* ప్రభువుతో సరియైన సంబంధం కలిగియుండ గోరితే, మనం ఒకరితో నొకరం సరియైన సంబంధం కలిగియుండవలసి యుంది (1 యోహాను 4:20 చూడు). అపొస్తలులు విభాగింప బడియున్నారు (లూకా 22:24); అపవాది యొక్క అగ్నిబాణాలనుండి కాపాడబడడానికి వారు ఏకంకావలసి యుంది (17:11; 17:20–23 చూడు).

*ఏకత్వానికి మూల సూత్రము ప్రేమ.* తన కడసారి చర్చలో ప్రభువు ప్రేమను గూర్చి అధికంగా తెలియజేశారు: దేవుడు ఆయనను ప్రేమిస్తున్నాడు (15:9), ఆయన దేవుని ప్రేమిస్తున్నాడు (14:31), యేసు తన శిష్యులను ప్రేమిస్తున్నారు (15:9, 12), వారు ఆయనను ప్రేమించ బద్ధులైయున్నారు (14:15, 21, 23, 28). వారు ఒకరినొకరు ప్రేమింప బద్ధులైయున్నారు. తాను వారిని ప్రేమించినట్టు, వారు ఒకని నొకడు ప్రేమించుకోవాలని ముందుగానే తెలియజేశారు (13:34). ఆయన దాన్ని తిరిగి చెప్పుతున్నారు: "నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీరొకనినొకడు ప్రేమింపవలెననుటయే నా ఆజ్ఞ" (15:12; 15:17ను కూడ చూడు). ఆయన ప్రేమించినట్టు ప్రేమించడాన్ని అపార్థం చేసికొనకయుండునట్టు ఆయన యిలా వివరించారు: "తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు"[31] (15:13). త్వరలోనే సిలువపై ఆయన తన ప్రాణాన్ని వారికొరకు పెట్టనైయున్నారు.

## పవిత్రమైన హెచ్చరికలు

ఆస్ట్రేలియానుండి వెళ్లిపోయే మా గడువు దగ్గరపడినప్పుడు, మేము వెళ్లిపోయిన తరువాత ఏలాటి తప్పులు జరిగే అవకాశముందో ఆ ప్రతిదాన్ని గూర్చి ఆలోచించడానికి నేను ప్రయత్నించాను. భవిష్యత్తును నేను ఏలాగూ చూడలేననుకో, గనుక ఎలాటి సమస్యలు వచ్చే అవకాశముందో వాటిని ఆలోచన చేశాను. దానికొరకు స్థానిక సంఘాన్ని సిద్ధం చేశాను. ప్రభువు భవిష్యత్తును ఎరుగగలరు, గనుక ఆయన తన శిష్యులకు దానికి సంబంధించిన హెచ్చరికలనిచ్చారు. తన శిష్యులకొరకు వేచి యున్న హింసపై ఆయన ప్రత్యేక దృష్టిని నిలిపారు. ఇంతవరకు, లోకం యొక్క ద్వేషము ఆయనపై కేంద్రీకరింప

బడియుంది (15:18, 24). అయితే, ఆయన వెళ్లి పోయిన మీదట, ఆ ద్వేషం వారిపైకి మళ్లించబడుతుంది (15:20; 17:14–18 చూడు). అపొస్తలులను ఆయన యిలా హెచ్చరించారు, “వారు మిమ్మును సమాజమందిరములలోనుండి వెలివేయుదురు”; “మిమ్మును చంపు ప్రతివాడును తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చియున్నది” (16:2).[32] శోధనలు వచ్చినప్పుడు వారు “అభ్యంతరపడకుండునట్లు” ఆయన వారికీసంగతులు తెలియజేశారు (16:1, 4 చూడు). “లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నా”ననే పలుకులను ఆయన చేర్చారు (16:33).

## స్వార్థరహితమైన విజ్ఞాపన

ఆస్ట్రేలియాలో నుండి మేం వచ్చేసేటప్పుడు, అక్కడున్న సోదర సోదరీమణులకు పట్టుదలతో ప్రార్థించాం. “God be with you till we meet again”[33] అనే పాటపాడుతుంటే, నా భార్య కండ్లలో యింకా నీళ్లు గిర్రున తిరుగుతాయి. తన శిష్యులతో ఈ చర్చ ఆయన కదిలింపబడే ప్రార్థనతో ముగించారు. యోహాను 17[34] “మానవ చరిత్రలో పరలోకంతో భూలోకం బహు సన్నిహితమైన సంబంధం కలిగించిందని”[35] Robert Culver ఈ ప్రార్థనను పిలిచాడు. “యోహాను 17 … సువార్త రచనల్లో ‘అతిపరిశుద్ధమైనదని’ Warren Wiersbe రాశాడు. పాపులకొరకు పరిహారంగా తన ప్రాణాన్ని యివ్వకముందు కుమారుడైన దేవుడు తండ్రియైన దేవునితో సంభాషించిన దానిని మనం వినగలిగే అవకాశాన్ని ప్రసాదించారు”![36]

యోహాను 17 ప్రార్థనలో మూడు భాగాలున్నాయి. తన తండ్రితో ఆయనకుగల సంబంధాన్ని గూర్చి మొదటిగా యేసు ప్రార్థించారు (1–5 వచనాలు). తన్ను గూర్చి ఆయన అడిగినదంతా, తాను మహిమపరచబడాలని (1, 5, 24 వచనాలు; 12:23, 24, 27, 28). రెండవదిగా, ఆయన తన అపొస్తలులకొరకు ప్రార్థించారు (17:6–19; 24–26 వచనాలు కూడ చూడు). వారిని కాపాడుమని, ప్రతిష్ఠించుమని (11, 15, 19 వచనాలు) వారిని ప్రేమించుమని ప్రార్థించారు (26 వ.). చివరిగా, అపొస్తలుల మాటలద్వారా తనయందు విశ్వాసముంచే వారికొరకు ఆయన ప్రార్థించారు (20–23 వచనాలు). అంటే, ఆయన నీ కొరకు నా కొరకు కూడ ప్రార్థించారన్న మాట. ఎంతటి అద్భుతమైన ఆలోచన! విశ్వాసులందరు “ఏకమై” యుండాలని, దానివలన లోకము ఆయనను అంగీకరించునట్టుగా ప్రార్థించారు (21, 23 వచనాలు). క్రీస్తు సంబంధులని చెప్పుకొంటూ విభాగింపబడినవారికంటె ప్రపంచ సువార్త ప్రకటనకు మరో అంతరాయం ఏదీ ఉండదు.

## ముగింపు

ప్రభువు యొక్క “చివరి గడియ ఏర్పాట్లను” గూర్చి యింకా చెప్పవచ్చు. ఉదాహరణకు, మా కుటుంబం ఆస్ట్రేలియా విడిచి వెళ్లేటప్పుడు ఫోటోలు యింకా యితర గుర్తులు మా స్నేహితులకిచ్చాం – ఒకరికొకరం జ్ఞాపకం ఉండేలా ప్రభువు రాత్రి భోజనాన్ని ఆయన స్థాపించడం ద్వారా క్రీస్తువారు ఆలాటి దాన్నే చేశారు (లూకా 22:19;

1 కొరింథీ. 11:24, 25).

## నోట్సు

ప్రేమ, విధేయత, ఫలములను ఫలించుట, పరిశుద్ధాత్మ, లోకంతో మన సంబంధము వంటి అంశాలమీద యోహాను 14–17ను అమర్చవచ్చు. "మేడగది – సందేశం" అని దీన్ని పిలువ వచ్చు. "ప్రేమను గూర్చిన సందేశం," "విధేయతను గూర్చిన సందేశం," మొదలగు ముఖ్యాంశాలను చేర్చవచ్చు. "ఆయన వారిని అంతము వరకు ప్రేమించెను" అని దీన్ని చర్చించవచ్చు (యోహాను 13:1 చూడు). ఆ చివరి గడియలో ప్రభువు తన శిష్యులకు ఏమి చేసినది కనుపరచవచ్చు. "మీ హృదయములు కలవరపడనియ్యకుడి" (14:1). ఆదరణకు దీనిని చూపించవచ్చు.

యోహాను 14–17లో ప్రసంగాంశాలు అనేకాలు.[37] యోహాను 14:1–6; 15:1–11, 17:1–26 వంటి గొప్ప భాగాలమీద ప్రసంగించవచ్చు . యోహాను 14:6 మరియు 16:8ల మీద వ్యక్తిగతమైన ప్రసంగాలు చేయవచ్చు.

---

సూచనలు

[1]వెక్తిగతమైన ఉదాహరణను ఉపయోగించు. [2]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 199. [3]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press, 1961), 292. [4]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1462. [5]యోహాను 14–17పై యింకా చదువుటకు ట్రూత్ ఫర్ టూడే మొత్తం ప్రచురణలను చదువు. [6]లోకశాంతి వెలుపల నుండి ప్రతిపాదించబడేది, తాత్కాలికమయ్యింది. ప్రభువు అనుగ్రహించు శాంతి అంతరంగ సంబంధమైనది. [7]వాస్తవానికి, ఆమె 99 ఏండ్లు బ్రదికింది. [8]ఈ వాగ్దానం షరత్తుమీద ఆధారపడింది. దేవుని ఎదుట మనం జీవించే విధానంతో ముడివేయబడింది (1 యోహాను 3:22), ఆయన చిత్తానుసారంగా అడుగవలసియుంటుంది (1 యోహాను 5:14). యేసు నామమున ప్రార్థించడం క్రొత్తనిబంధనలో నొక్కి చెప్పబడింది (ఎఫెసీ. 5:20; కొలస్సీ 3:17). చివరిలో యేసు నామమున అని చెప్పడానికంటె ఎక్కువైనది. [9]పరిశుద్ధాత్మ రాకముందు ప్రభువు ఎందుకు వెళ్లిపోవాలో ఆయన వివరించలేదు. యేసు యింకను మహిమ పరచబడలేదు గనుక ఆత్మ యింకను అనుగ్రహింపబడలేదనే భావన యోహాను ముందుగానే సూచించాడు (7:39). యేసు మరణం, సమాధి, పునరుత్థానం జరుగువరకు క్రీస్తు సువార్తను సంపూర్ణంగా బయలుపరచుటకు పరిశుద్ధాత్మ రాడు (1 కొరింథీ. 15:1–4). [10]దాసుడు తన యజమానునికంటె గొప్పవాడు కానేరడు గదా? (యోహాను 13:16).

[11]"గొప్ప కార్యాలు" అనే పదం సువార్త ప్రకటనవలన జరిగిన గొప్ప జనసమూహము యొక్క మార్పును తెలుపుతుందని కొందరు అంటారు. వాక్య భాగములోని సందర్భాన్ని బట్టి "కార్యములు" అంటే "అద్భుతములు" అనేది సహజమైన అర్థం. అయితే యేసు పద ప్రయోగములోని సామర్థ్యాన్ని తెలుపుతున్నారు, "నేను గొప్ప కార్యములను చేశాను (అద్భుతాలను) అయితే మీరు అనేక ఆత్మలను మార్చినప్పుడు నేను చేసిన అద్భుతములకంటె అది ఎంతో గొప్ప కార్యం." [12]పరిశుద్ధాత్మ అపోస్తలులతోను, అపొస్తలులలోను పనిచేస్తాడు, లోకాంతమువరకు ఆయన క్రైస్తవులతో ఉంటాడు. [13]"దేవత్వము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి "దైవ లక్షణములు కలిగియుండుట" అని అర్థం. [14]ఒకే దేవత్వములో ముగ్గురు వ్యక్తులున్నారు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ. [15]క్రొత్త నిబంధన లేఖికులలో యోహాను ఒక్కడే ఈ పద ప్రయోగం చేశాడు. యోహాను 14–16ల్లో పరిశుద్ధాత్మను సూచించడానికిని (14:16, 26; 15:26; 16:7); 1 యోహాను 2: 1లో ప్రభువును సూచించిన దానికిని ఉపయోగించాడు. [16]ఆంగ్లములోని పలు తర్జుమాలను ఉపయోగించాం. [17]"పరిశుద్ధాత్మ పూర్ణుడైన" (లూకా 4:1) యేసు ఎదుట నిలిచియున్నారు, ఆయన పరిశుద్ధాత్మ అనుగ్రహించిన శక్తిని వారితో పంచుకొన్నారు (మత్తయి 10:8). [18]ప్రతి క్రైస్తవునితో పరిశుద్ధాత్మ ఉన్నాడు (అపొ. 2:38; 2 తిమోతి 1:14), అపొస్తలులలో ఉన్నలాగు కాదు. వారు అద్భుతరీతిగా ఆత్మను పొందియున్నారు (అపొ. 2:4; 5:12 చూడు). [19]పరిశుద్ధాత్మ ప్రతి క్రైస్తవునిలో

ఉంటాడు గాని, అపొస్తలులలో ఉన్నట్టు కాదు (అపొ. 2:38; 2 తిమోతి 1:14). వారికి పరిశుద్ధాత్మ వలన అద్భుత శక్తులివ్వబడ్డాయి (అపొ. 5:12 చూడు). [20]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol.1 (Wheaton, Ill.:Victor Books, 1989), 362.

[21]యోహాను 16:13లో పరిశుద్ధాత్మ "తనంతట తానే ఏమియు మాట్లాడక" అని ఉంది. [22]లేఖనములు అంటే దాఖలు చేయబడిన దేవుని వాక్యము (2 పేతురు 3:15, 16). [23]ఈ వాక్య భాగంలో, యేసు మనస్సులో ఏ భావం ఉందో చెప్పుట సులభం కాదు. [24]"కొంత కాలం" (16:16–19) అనే ప్రయోగం ఆయన తన పునరుత్థానం మాట్లాడేటప్పుడు సరియైన ప్రయోగమే చేశారు (యోహాను 16:25). [25]యోహాను 15:1–8 అన్వయింపచేయుము. వివరాలకు "ప్రభువు కొరకు ఫలములను ఫలించుట" అనే ప్రసంగమును చూడు. [26]యోహానులోని "నేను" అనే ప్రతిపాదనలో ఇది అకరిది. ("క్రీస్తు జీవితం, 1ను" చూడు). [27]NIVలో "దేవునియందు నమ్మిక ఉంచుడి; నాయందు నమ్మిక ఉంచుడి" అని ఉంది. [28]యోహాను 14–17లో, విశ్వాసానికి సంబంధించిన యితర లేఖన భాగాలకు 16:30, 31; 17:8, 20, 21లను చూడు. [29]"ఫలములను ఫలించు" అనే వాక్యానికి అర్థాన్ని "ప్రభువు కొరకు ఫలములు ఫలించుట" అనే పాఠమును చూడు. [30]ఆయన లోకంలోనికి ఎలా పంపబడ్డాడో (17:3, 8, 18, 21, 23), అలాగే ప్రభువు తన అపొస్తలులను లోకంలోనికి పంపబోతున్న విషయం యోహాను 14–17లో నొక్కి చెప్పబడింది –గనుక వారు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుదురు (15:27). మహా ఆజ్ఞ మనకు కూడ వర్తిస్తుంది గనుక దానిని మనకు అన్వయించుకోవచ్చు (మత్తయి 28:18–20 పై ఉన్న చర్చను చూడు).

[31]ఆయన తన ప్రాణాన్ని శత్రువుల కొరకు సయితం పెట్టారు (రోమా. 5:8–10). [32]దీనికి పౌలు అనబడిన సౌలు ఉదాహరణయై యున్నాడు. అతడు క్రైస్తవులను హింసించుతున్నప్పుడు (అపొ. 8:1, 3; 9:1, 2 ), తాను దేవుని చిత్తాన్ని జరిగిస్తున్నట్టు భావించాడు (అపొ. 26:9; గలతీ. 1:13, 14). [33]*Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994. [34]ఈ ప్రార్థనను గూర్చి ఎక్కువ వివరాలకు ట్రూత్ ఫర్ టుడే ప్రచురించిన "మనకొరకై యేసు ప్రార్థన," "మరువబడిన ప్రభువు ప్రార్థన" అనే పాఠాలను ఆంగ్లములోని ఆగస్టు 1985 సంచికలో చూడు. [35]Robert Duncan Culver, *The Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 237. [36]Wiersbe, 367. [37]ఈ భావాలకు మూలాలను గూర్చి సూచన 5లో ఉన్నాయి.